# తాళంచెవులు

నా మాట ఎవరూ మర్యాదకైనా వినడం లేదు నాకు ఏడుపొస్తుందనిపించి ఆ ఆలోచనతో కొద్దిగా నవ్వొచ్చింది. బాగానే ఉంది! షేక్స్‌పియర్ చెప్పిన 'తిరిగి వచ్చే శైశవం' కాబోలిది! కాకపోతే నలుగురూ నామాట వినడంలేదని ఏడుపు రావటం ఏమిటి ఈ వయస్సులో!

మిగతా స్నేహితులంతా ఇంకా వాదిస్తూనేఉన్నారు వాదిస్తారు. వాళ్ళకేం! సీరియస్‌గా తీసుకోకపోతే ఆటంబాంబు, అగ్నిపర్వతంకూడా కమ్మగానే ఉంటాయి నలుగురూ వినేలా చప్పరించడానికి. నేనెంత ఘోషించినా వాళ్ళెవరూ పట్టించుకోరే! పైగా నవ్వుతున్నాడు ఒక్కొక్కడూ అరవైఏళ్లు నెత్తికెక్కినా ఇంకా ఒక్కడికీ పెద్దమనిషితరహా నిలపెట్టుకోడంచేతకాలేదు

నేను అన్నదిది: "తాళంకప్ప, తాళంచెవి అన్నవి కొత్తలోతుగా ఆలోచిస్తే అతి నీచమైన వస్తువులు. అవి మనిషిమీద మనిషి విశ్వాసాన్ని అపహాస్యంచేస్తాయి వాటిని చూసి సిగ్గుపడాలి ఈ నాగరిక మానవుడు" అన్నాను. అంతే. అందరూ విరగబడి నవ్వారు. శ్రీహరిరావు మరీని నవ్వడమే కాకుండా 'తాళంకప్ప, తాళంచెవి!.. నమ్మకం, నిజాయితీగల ఫలానా బీరువాలనే వాడుడు. భద్రతకు చిహ్నము," అని ఉచితంగా, అయాచితంగా ప్రచారంచేస్తున్నాడు తాళంఉన్న బీరువాలకి

వాళ్లకి నచ్చచెప్పాలని చూశాను నా వాక్చాతుర్యాన్నంతటినీ వినియోగించాను. అచ్చే వాళ్ళు నమ్మనివిషయాల్ని నమ్మించడం ఎవరితరం? డెమాస్తనీసు, సురేంద్రనాథ బెనర్జీ ఆఖరికి గిరీశంకూడా ఆపని చెయ్యలేరు. అడవిమనుష్యులు! మళ్లీ తాళంకప్పలు ఉండాలంటారు? అడవి మనిషి ఇతరవిషయాల్లో ఎంత అమానుషంగా ప్రవర్తించినా తాళంకప్పలు వాడక పోడంతో అతను నాకు ఆదర్శప్రాయుడయ్యాడు. అతను తనజాతివాళ్ళని తనలాగే భావిస్తాడన్నమాట. ఇనప్పెట్టె తాళంచెవులు గలగలాడించుకుంటూ, పెళ్లాన్నికూడా నమ్మకుండా వెంటతీసుకుపోయే ఓ నాగరికుని మానవత్వం ఆటవికుడి మానవత్వంకంటె ఏం ఎక్కువ? ఈవాదన ఘాటుగా ఉందనిపించి వెంటనే బయటపడేశాను. వాళ్లు ఇంకా పెద్దగా నవ్వడంసాగించారు.

సుబ్బారావు ఒక్కడే దూరాన కూచుని పేపరు చదువుతున్నాడు కొంచెం కులాసాగా కనిపించిందికాబోలు పైకి చదివాడు. "ఇద్దరు మనుషులు ఒక లక్షాధికారి ఇంట్లో పదివేలరూపాయల రెండుఅణాల తొమ్మిది పైసలు దొంగిలించారు సమంగా పంచుకోగా పైగా మిగిలినపైసను ఒక కంసాలివద్దకు తెచ్చి రెండు చేయమన్నారు. కంసాలి వాళ్ల ముఖారవిందాల్ని చూసి అనుమానించి "

శ్రీహరిరావు ప్రశంసాపూర్వకంగా అన్నాడు "ఏం నిజాయితీ?"

"నీకార్థం దొంగతనం చేశారంటున్నాడాయె నిజాయితీ ఏమిటి?"

"నిజాయితీకాక మరేమిటీ. పెద్దపులి పేరంటాలికి పెడుతుందా అన్నట్టు వాళ్లలో నిజాయితీ లేకపోతే ఎవడోఒకడు రెండో వాణ్ణి దగాచేసో, పీకకోసో అంతా స్వాహా

## "జ్యేష్ఠ"

చెయ్యచ్చుగా!"గర్వంగా అన్నాడు శ్రీహరిరావు చిత్రం! ఈఆలోచన ఆ దొంగలిద్దరికీ రానేలేదు, ఒకానొక పెద్దమనిషి శ్రీ శ్రీ శ్రీ శ్రీహరిరావుకి ఒచ్చింది!

శ్రీహరిరావుకి అటువంటి ఉద్దేశాలున్నాయనికాదుకాని అదీ సాధ్యమే. ఓ మనిషిని దోచినవాడు తోడుదొంగనిమాత్రం ఎందుకు దోచలేడూ? అంతవైచిత్ర్యంలోనూ అదోనీతి! మనిషిలో ఒక్కొక్క సుగుణం ఉంటుంది బురదలో పద్మంలాగా.

ఆ 'దొంగ' గొడవలోపడి అసలు గొడవ మరిచాను.

అసలీ తాళంచెవుల ద్వేషం నాకీనాటిది కాదు. నేను గిండీలో ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడే కలిగింది. కాని యవ్వనపు సమస్యలే వేరు — వాటిల్లో నికార్సయిన సమస్యఏదీ ఉండదు. కాని ఆ సమస్యలలోనే ఉంటుంది ఆనందం అనేది పెద్దవాళ్లమయ్యాక బోలెడన్ని విజయాలు చూస్తాం, అనుభవిస్తాం. కాని నాకు పదేళ్లప్పుడు హార్మోనియంమీద "రఘువంశ సుధాంబుధి " వాయించడం మొదటిసారి చాతనయినప్పుడు కలిగిన ఆనందం ఇంకెప్పుడూ కలిగినసుర్త లేదు ఈ అరవైయేళ్ళవరకూ . ముందుకలిగే అవకాశమూలేదు ఇంతమాట్లాడేనా! చాదస్తం వృద్ధాప్యపులక్షణాల్లో ఇదొకటి. యౌవనుల్లో చాదస్తం ఉండంటే దానర్థం వాళ్లవి ముసిలి మనస్సులన్నమాట.

నేనూ, హనుమంతరావు అనే మరో వాడూ ఓరూం తీసుకుని ఉండేవాళ్లం. గదికి తలుపుంటుందిగా. తలుపుంటే తాళమూ ఉంటుంది ఆ తాళంకప్పకి ఒకటే చెవి. అది జేబులోవేసుకుని హనుమంతాయ్ ఎక్కడికో పోయేవాడు నా బతుకు వీధి పాలయ్యేది 'హావిధీ' అనుకుంటూ ఏ అరుగుమీదో కూర్చునేవాణ్ణి బి. యీ. చదువుతూ ఇదేం ఖర్మం అని ఏడుపొచ్చేది. చూడండి. దరీ, వీధిలో అనీకాదు బాధ—బి. యీ. స్టూడెంటు అరుగుమీద కూర్చోడమేమిటీ అనీ? మనిషి ఇలాగే కొన్నాళ్లకి మనిషిలా ఆలోచించడం మానుకుంటాడు. పోలీసు పోలీసులాగే ఆలోచించడం నేర్చుకుంటాడు; నేను సామర్సెట్ మామ్ నవలలు చదివి అతను డాక్టరని అనిపిస్తోందంటే మా రెండోవాడు మామ్ మెడిసిన్ చదివాడు కాని ప్రాక్టీస్ చేయలేదన్నాడు... ఇంతకీ నేనేంచెప్తున్నానూ.. ఆఁ హనుమంతరావు సంగతి నాకూ హనుమంతరావుకీ ఆ విషయమై పోట్లాటలు జరిగేవి. హనుమంతరావునాన్న లక్షాధికారి. అంచేత వాడికి బాధ్యతలూ అవీ తెలియవు. మనకి ఓరూమ్‌మేటు అనబడే ఒకడున్నాడు, వాడికి రూంకొచ్చాక లోపలికి వెళ్లాలనే కోరిక ఉండడం సహజం, మనం తాళంచెవి ఏ పొరుగింటి బామ్మగారికో ఇచ్చి 'ఇచ్చ వచ్చిన నీతిని పోడం ఉత్తమం, అని వాడికి అనిపించేదికాదు. ఆలోచించగా ఈ విషయంలో వాణ్ణి తిట్టీ, నీతులు పాఠంచెప్పీ ప్రయోజనం లేదనిపించింది. ఏ సమస్యకైనా మొదలెక్కడో చూడ్డం మంచిది. ఆలోచించాను. అసలు కారణం తాళంకప్ప. గదికి తాళం లేకపోతే హనుమంతరావుని అనవలసిన అవసరం ఉండదు

"గదికి తాళంవేయడం మానేద్దాం" అన్నాను హనుమంతరావు నాకు మతి భ్రమించిందేమో నన్నట్లు చూశాడు. నేను ధీమాగా నవ్వాను నా ఆలోచన అనాచరణీయమైనా, అపురూపం కాదూ! మానవ

# ★ తాళంచెవులు ★

త్యాన్ని ఆకాశానికెత్తే ఆలోచనకు ఇంతవరకు మహాత్ములకే వచ్చింది! "ఈ ఆస్తిపాస్తులూ, నగలూ, నాణాలూ ఎందుకివన్నీ!" అనేకదా గొప్పవాళ్ళంతా బోధించింది ఆ బోధన చివర వాళ్లు చెప్పని, చెప్పదగిన మాటేమిటంటే 'ఇక నీకు తాళంకప్పల బాధ ఉండదు' అనేకదా!

వరే హనుమంతరావు తాళంచెవి పక్కింటి శామ్మగారి కిచ్చి వెళ్ళేవాడు ఆవిడకి కళ్ళు మసక. నేను తాళంచెవికోసం అడిగితే ఆవిడ నా చేతులు తడిమిచూసి "నీచేతికి మురుగులేవు నువ్వు దొంగవెధవ్వి (హనుమంతుడిచేతిని మురుగులున్నాయి వాడు ఇంజనీరయినా మురుగులు విడిచిపెట్టలేదు. కళ్యాణవగలన్నీ కొనగా తనక్కూడా నగలు కొనే తాహతు తనకుందని చెప్పుకోవాలని!). ఫో! వాడు తాళం ఇచ్చింది, ఆ మురుగుల వుత్రాడు" అన్నది. ఆవిడ అమాయకత్వం అలాంటిది ఆ మురుగులబ్బాయి-తాళంచెవి కొవలసివచ్చే మరో మురుగులేని అబ్బాయి సౌకర్యార్థమే కాకపోతే తనకి తాళంచెవి ఇవ్వడం ఎందుకు? అనే ఆలోచనలేదు ఆవిడకి! మాతరంవాళ్లకి ఎంత అమాయకత్వం ఉంటే అంత మంచిది కళ్ళల్లో తన నీడచూసి ఎవరో పుత్రాకందులో ఉన్నాడని ఊరందర్నీ హడలగొట్టిన ప్రబుద్ధుడొకడుండేవాడు మాలో. వాణ్ణి అప్పణ్ణుంచీ 'మృగరాజు' అని గేలిచేసేవాళ్లం. పంచతంత్రంలో ఓ కథ ఉంది—ఈమధ్య ఆంధ్రపత్రికలో బొమ్మలకథగా పడిన పంచతంత్రం. మేం అది కథగానే చదువుకున్నాం. అప్పటివాళ్ళకిలా బొమ్మల్లో కథలు చెప్పడం అంతగా తెలీదు-కుందేలు సింహాన్ని నూతిలో నీడచూపించి దూకేలా చేస్తుంది, ఆ కథలో మృగరాజన్నమాట

అప్పటికే నాకు తాళంచెవంటే వరాగ్యం వన్నగిల్ల నారంభించింది జేబులో చిల్లర ఎక్కువగా ఉంటే గుల్ల తాళంకప్పలుకొని ఎవరూ చూడకుండా పప్పుచేసేవాణ్ణి తలుచుకుంటే నవ్వొస్తుంది ప్రపంచంలోని తాళంకప్పలు కొన్ని ఇలా తగ్గుతాయీ అని కాబోలు అనుకునేవాణ్ణి

తాళంకప్ప ఏ దుర్మార్గుడు కనిపెట్టాడో కాని— వాడు డబ్బు కనిపెట్టినవాడి తోడల్లుడై ఉంటాడు. ఇద్దరూ కలిసి శనిదేవత అల్లుళ్ళు మానవత్వంపాలిటి యమదూతలు

నేను డబ్బునిల్లా తిడుతూంటే మీక్కోపం రావచ్చు. "ముసలాడు ఇప్పుడు ఎన్ని కబుర్లైనా చెప్తాడు—అన్నీ సుఖాలూ అనుభవించేక" అని కాని దాన్ని గురించి వాదించడానికి చాదస్తం ఒక్కటే చాలదు. వుత్రవాళ్ల ఓపిక కావాలి నాకు చాదస్తం ఉంది కాని ఓపికలేదు కాని ఒకటి నిజం—ఈ నాణాలు రాకపూర్వంకూడా సంపద ఉండేది.

నేను ఉద్యోగంలో చేరాక ఈ తాళంచెవుల్తో అనుభవించిన బాధలు ఇన్నీ అన్నీ కాదు వాటిలో చాలావాటికి మాఆవిడ కారణం. ఇప్పుడు నేనా బాధలు తల్చుకుంటే నవ్వుతూ ఉంటుంది

ఓ మారు ఆవిడ బయటుంది-బయటున్న మనిషి తిన్నగా ఉండచ్చా? ఉహుఁ వరండాలో తన బిచాణా పరచింది నేను ఆఫీసు కెళ్లాక ఇంటికి తాళంవేసి ఆ తాళంచెవి మెలగుడ్డలమీద భద్రంగా ఉంచి (దొంగలొస్తే తాకరని కాబోలు) పెత్తనాలకి పోయింది నేను సాయంత్రం ఒచ్చిచూస్తే తాళంచెవి తాకరానిచోట ఉంది. ఏం చేసేది? దిక్కులేనివాళ్లు ఏం చేస్తారో అదే చేశాను నెమ్మదిగా రాత్రి ఎనిమిదిగంటలకు ఇంటికొచ్చింది మహా ఇల్లాలు ఏమిటిది?

అని అడిగితే "ఈమాత్రం దానికేనా? అయ్యో?" అని చేతులూపుతూ ఆటవిక నృత్యం చేసింది మెల్లగా అడిగితే ఇదీ తంతు కొంచెం ధాటీగా "అడిగామా! ఆయుధం ఉండనే ఉంది. ఉధృతంగా కనురెప్పలచేత కసరత్ చేయించి కన్నీరు కార్చి 'ఆడదై పుట్టడంకన్న అడవిలో మానై పుట్టడం మేలు" అనేయడం "మానుని పెళ్లాడితే చక్కగా పచ్చనిచీర కట్టుకుని, చిగుళ్ళూ, పువ్వులూ వేసుకుని కలకల్లాడుతూ ఉంటుంది (నీకుమల్లే ఏడవకు) అప్పుడు తాళంచెవులు మెలబట్టలమీద ఉంచి ఊరేగను కూడానూ" అన్నాను ఓ మారు ఆవిడ ఏడిశావులే నిన్ను మూడు గంటలు ఇంట్లోకొలకుండా చేసానా లేదా?" అన్నట్టు తల ఆడించి, "చెప్పొచ్చు లెండి. మహా" అంది మనిషికి తాళంచెవి ఇవ్వాలనే ఆలోచనే రాదే! ఏమైతేనేం మూడు గంటలు నిష్కారణంగా పోయాయి. తాళంచెవి సమస్య లేకపోతే నేనప్పుడు రామాయణం చదివి ఉందును రామాయణంలో పిడకలవేట అంటే అదే కాబోలు అలాంటిదే.

ఆఫీసు కాగితాలు దాచిన పెట్టెతాళం పోయిందో సారి పోడంకాదు గుత్తిలోంచి జారిపోతే మా ఆవిడే మెంతులడబ్బాలో వడేసింది ఆ కాగితాలు తెమ్మనేవాడు ఆఫీసరు

"పెట్టెతాళం పోయింది సార్"

"నే నడిగేది తాళం కాదండి డాక్యుమెంట్స్"

"చిత్తం. రెండిటికీ సంబంధం ఉందండీ నా విషయంలో"

"ఇంజనీరింగులో తాళం చెవికీ, ఆఫీసు ఫైలుకీ ఏం సంబంధం లేదనుకుంటాను లేక ఏమైనా రీసెంట్‌గా కనుక్కున్నారా?" అని అనుమానంగా అడిగేడు. "మీరు బి యీ యేనా అది కాకుండా"

మా రెండోవాడు ఓ కొత్తరకం తాళంకప్ప తీసుకొచ్చాడు దానిలో అయిదు రింగులుంటాయి వాటిమీద ఏవేవో అక్షరాలుంటాయి అయిదు రింగులమీద ఉండే అక్షరాల్లో ఓ అయిదు (అవి ప్రతితాళానికీ మారుతూ ఉంటాయి) ఓ వరసలో ఉన్నప్పుడు మాత్రమే ఆతాళం తెరిచే వీలుంది వరే వీడు సెలవలకి బనారస్‌నుంచి వస్తూ ఆతాళంకప్ప తెచ్చాడు. అది నాబీరువాకి వేశాడు. వాడు ఆప్యాయంకొద్దీ ఇచ్చాడు కదా అని వాడుతూన్నాను ఆ బీరువాలో నా కళ్లజోడూ, పుస్తకాలూ, బట్టలూ ఉండేవి ఉన్నట్టుండి ఆ అక్షరాలు మరిచిపోయాను తాళంరాదూ. అబ్బాయి నడిగితే వాడూ తప్పు చెప్పాడు వాడిస్నేహితుడెవడికో తెలుసుట, వాడికి ఉత్తరం రాశాడు. ఆ మూడురోజులూ నేను పడ్డబాధ దేవుడి


ఓం తత్ సత్ కే టి కృష్ణమూర్తి ఆచారిగారి

"మేల్ మాయిల్ మందు"



ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్టరోగ నివారిణి
భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడు వారలకు
పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి
మేహరోగ నివారణ నూనె, లేహ్యం

నల్లమేహ, ఎఱ్ఱమేహ, సెగ, మేహరణములు, తిమ్మర్లు, మతిమాంద్యము, కుష్టములు, పిత్తకారికము, వాతకవ్యాధులు, వాతము, గుల్మము, తెలుపు, ఉష్ణం, గ్రంధి, కాళ్ల చేతులుమంట, రక్తబలహీనం, గజ్జి, దురద, వీర్యనష్టం, మూలవ్యాధి, మలబద్ధంమొదలైనఅన్నివిధముల దుర్ వీక వ్యాధులను పోగొట్టును

40 రోజులు (1 మండలము) నూనె, లేహ్యం రు 6/ తపాల్ ఖర్చులువేరు.

వివరములకు కేట్లాగులో చూడవచ్చును

కే టి కృష్ణమూర్తి ఆచారి & సన్సు, 5/22, మేల్ మాయిల్ పోస్టు, (N A Dt)

కెరుక. కళ్లజోడు లేకపోతే నా చెయ్యి నాకు సరిగా కనిపించదు. నేను రోజూ భారతం పది పద్యాలేనా చదవందే ఉండలేను రెండూ బీరువాలోనే ఉన్నాయి, ఆ స్నేహితుడు మంచిలెక్కల్లో మనిషి— అసలుపేరు టెలిగ్రాం ఇచ్చాడు మావాడి ఉత్తరం అందగానే ఇతరుల గురించి అంత శ్రద్ధగలవారు అరుదు.

ఇన్నిమార్లు తాళంకప్పలు నాచేతగడ్డి తినిపించినా క్షమిస్తూ ఒచ్చాను—"దొరకని పక్షిని వేటగాడు చంపకుండా విడిచిపెట్టినట్లు" అనిపించి నేనే నవ్వుకుంటూ ఉంటాను. మన అసమర్థతచూసి నవ్వుకోడం మనకి చాతనవాలి అప్పుడు మరొకళ్లు వేళ త్రిమాపితే వాళ్ళంటే మింగేసే కోపం కలగదు

నా ద్వేషం క్లైమాక్సు నందుకున్నది మా పెద్దమ్మాయి పెళ్ళిలో. అది కాలేజీలో తనతో చదువుకునే ఓ కుంకొయిని ప్రేమించింది. సిగ్గుతో మాతో చెప్పకుండా ఒచ్చిన పెళ్ళిసంబంధాలన్నిటిని తిప్పి కొట్టడం సాగించింది! ఇది పురుషద్వేషిణి కాదుకదా, మరి ఒక్కసారికూడా చూడకుండా ఆ యువమర్కటాల్ని నిరాకరిస్తోందే, ఏదో కారణం ఉండాలని నిలదీసి అడిగితే అసలుకథ బయటపెట్టింది. సరే ఆసంబంధమే ఖాయంచేశాం. కట్నం మూడు వేలూ మొయ్యడానికి వీలుగా ఉంటుందని చిన్న సూట్ కేసులో ఉంచాను. మా ఆవిడ తాళంవేసి చెవి తనదగ్గరే ఉంచుకుంది. ముహూర్తం దగ్గిరపడుతోంది. ఆవిడని తాళంచెవి అడిగాను. ఉలిక్కిపడింది. వాకబుచేస్తే మా తోడల్లుడి కొడుకు నాలుగేళ్ళవాడు దాన్ని పొట్టన పెట్టుకున్నాడని తేలింది (నిజంగానే మింగేశాడు!) మా వియ్యంకుడు అది విని అనుమానముగా చూశాడు, నేను కట్నం ఎగయ్యాలనిచూస్తున్నానేమోనని. అది నాజీవితంలో కల్లా పెద్ద అవమానం నిజానికి నాలో నేను ఏ అవమానమూపడేలా ప్రవర్తించలేదు. కాని నలుగుర్లోనూ? వెంటనే సూట్ కేస్ తెచ్చి గొడ్డలితో తాళం పగలేసి నోట్లూ, నాణాలూ నివేదించుకున్నాను. పెళ్ళి ఐదు రోజులూ ధుమధుమ లాడుతూనే వున్నాను.

ఆ తర్వాత ఆవిడదగ్గర తాళం చెవులగుత్తి తీసుకొని ఇంట్లో వున్న ప్రతి తాళంకప్పా తెరిచేశాను. గుత్తి బావిలో పడేస్తానంటే చిన్నమ్మాయి అడ్డుకుంది. "మనం అనుకున్నవన్నీ చెయ్యలేం నాన్నా. జీవహింస అని, పాలు పిండడం మానుతున్నామా? లేక పిండడం మానుతున్నామా? నిజమే తాళంచెవి మనిషి సర్వమానవ సౌభ్రాత్రానికి తలవంపే. నేను పెట్టికి తాళం వేయలేదోసారి అన్నయ్యగారబ్బాయి ఒచ్చేసి నా ఫ్రెండ్సుకి పంపాలని కొన్న గ్రీటింగ్ కార్డుల మీద "కాకి నక్క అ ఆ ఇ ఈ" అంటూనాడి చిన్నభాషలో ఆధునిక కవిత్వం రాసేశాడు. మనకీ పరిస్థితులలో తాళంచెవి లేందే బతుకే లేదు" అని చెప్పింది. అమ్మాయి తెలివి చూస్తే ముద్దొచ్చింది. కాని—నిజం చేదు. మనుషులు అందరూ 'మన పరిస్థితుల్లో ఇంతకంటె గత్యంతరం లేదు' అని ఊరుకునే వాళ్ళయితే వోల్టెయిర్ ఎవరు? వీరేశలింగం ఎవరు? రామమోహనరాయలు ఎవరు? అసంతృప్తిలోంచే కదా సంస్కరణా, పురోగమనం ఒచ్చేది! ఒంటెద్దు బండితోనే మనిషి తృప్తిపడి ఉంటే.

కాని ఏం చెప్పాలో తెలియలేదు "నువ్వు చెప్పింది నిజమేతల్లీ, కాని—" అని క్లబ్ కొచ్చేశాను. అది ఊళ్ళోవున్న రిటైరైన పెద్దమనుషులం స్థాపించినది దానికింకా పేరుపెటలేదు. 'గ్రేబియర్డ్' అని ఒకరు సూచించారు. కాని అది మోటుగా ఉంది. 'సెకండ్ చైల్డ్ హుడ్' అనాలని మరొకరు ఏదీవద్దని ఇద్దరు; అది కోరికలు చంపుకోడానికి చిహ్నంట!

క్లబ్ లోనైనా మెదడూ మెదడూ రాపాడితే ఏమైనా పరిష్కారమార్గం జ్వలించవచ్చునని ఆశపడి చర్చలేవదీశాను కాని జోగీజోగీ రాసుకుంటే బూడిదే వన్నట్లు రెండు తెల్లతలల సంఘర్షణల ఫలితం శిరోవేదన అయికూర్చుంది.

* * *

ఆలోచించాను. ప్రస్తుతవ్యవస్థ ఉన్నన్నాళ్లూ తాళంకప్ప తప్పదు; అసలు నాగరికతే చాలావరకు నాకు నచ్చదు. అసలు నాగరికత లక్ష్యమేమిటి? నల్లరాతిలాంటి ఆదిమమానవుణ్ణి నాగరికత తన సూత్రాలతోటీ, నియమాలతోటీ చిత్రిక పట్టి సుందరశిల్పంలా చేయాలనీ అసలు ఆశయం. ఆదిమమానవుడు ఇప్పుడు కొద్దిగా దవడఎముకల్ని మార్చుకున్నాడు, బట్టలు వేసుకుంటున్నాడు, భాష వాడుతున్నాడు, పరిశోధనలు చేస్తున్నాడు. కాని తన తోటి మనిషిని బాధించడం, ద్వేషించడం మానాడా? కుట్రలూ, కుతంత్రాలూ, విషవాయువూ, దొంగసభ్యతా, ఇత్యాది విషయాల్లో అనాగరీకులే నయం (వాళ్లకి తాళంకప్పల అవసరం లేకపోబట్టి సోదర భావం ఎక్కువని తేలుతుంది)

ఎక్కడికి పోవాలో తేలలేదు.

మా పెద్దవాడికి ఏజన్సీలో ఉద్యోగం ఐంది మేం అక్కడ ఉండేదీ చిన్న ఊరే చుట్టూ కొంతమైదానం దానిచుట్టూ కొండలూ, చక్కని ప్రకృతీ నడుమ సెలయేరుల్లా మెరిసే తారురోడ్లు.

నేను ఊళ్ళో ఉండనన్నాను. చూస్తూంటే నాకు తాళంకప్పలు, తాళం చెవులతో పిచ్చెత్తేలా ఉంది. ఇప్పుడు వికారం కలుగుతోంది. కడుపులో ఓ బొంకుతాళంచెవితో ఎవరో కెలుకుతున్నట్లు బాధ.

పోట్లాడాను ఊరవతల కొండపొదాలవద్ద నాకో గుడిశవేశారు. తలుపులు వద్దన్నాను కాని చలిగాలి వీస్తే కొయ్యబారిపోతానని తలుపులు బలవంతంగా కట్టారు.

నాకు మంచం వద్దన్నాను. మావాడు బతిమాలాడు. అంతగా నేను నేలమీద పడుకోడం ఇష్టంలేకపోతే ఓ అరుగు కట్టించమన్నాను

నాగరికతలో ఉన్న సుగంధం ఒక్కటే. అదే సాహిత్యం—పోనీ లలిత కళలు. ఇదే ఈ కీకారణ్యంలోని సుగంధకుసుమాలు. మిగతావన్నీ నిర్గంధకుసుమాలు. దొంగ దేశభక్తి, కుహనా సంస్కారం, ఆర్థిక బాధలు ఇవన్నీ ముళ్ళు. అదీ నాగరికత నాకు పుస్తకాలు కావాలన్నాను. ఎందుకు అజ్ఞానంకీ జ్ఞానంకోసమే జ్ఞానం అని సమాధానించుకున్నాను

కొన్ని నెలలు శ్రమించి ఓ చిన్న ఉద్యానవనం తయారుచేశాను ..

ఒకొక్కక్క రోజున నాకు మనిషి అన్నవాడు కనపడడు. మనిషిమాట వినకుండా నాలుగేసి రోజులు గడిపిన సందర్భాలున్నాయి. పిట్టలు మాత్రం జాస్తీగా ఒస్తూ ఉంటాయి. ఉదయాన్నే కొంతసేపు భగవద్ధ్యానం చేసి పుస్తకం ఒడిలో పెట్టుకుని ఇవతల ఎండలో కూర్చుంటాను, పిట్టలు మాట్లాడుకుంటూ ఉంటై—అదేదో వాళ్ళ ఇల్లయినట్లు ఓ చక్కని ఇల్లాలు భర్తతో ముచ్చటిస్తున్నట్లు హాయిగా మాట్లాడుతూ ఉంటాయి రెండు పక్షులు. చూస్తూ ఉంటే సూర్యుడు చూరెక్కుతాడు—పుస్తకం నిద్రపోతుంది.

పగలో, రాత్రో కలల్లో ఇల్లూ, పిల్లలూ గుర్తొస్తారు నేను వాళ్ళకి దూరమై సాధించేదేమిటి? అని ఒళ్ళు జల్లుమనిపిస్తుంది. వెంటనే పోయి 'నా ఇంటి' తలుపు చూస్తాను— అప్పుడే పుట్టిన పాపలా బోసిగా నవ్వుతుంది— ఎదురు తలుపు-తాళంచెవుల్ని జయించానని ఒళ్ళు పులకరిస్తుంది—అంతే. ★


RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0.

ఎడ్రెస్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలక పేట బిల్డింగ్స్, హైద్రాబాదు - 2